క్లుప్తంగా

విద్యార్థులకు వైద్య పరీక్షలు



చౌటుప్పల్ రూరల్ : విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని మసీదుగూడెం,తూర్పుగూడెం, మందోళ్లగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంత్, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, బి.సంధ్య, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం కంటి , ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరాఫత్, ఫార్మాసిస్టు అన్నపూర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు జి.శ్రీనివాసరావు, శ్యామల పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలి

యాదగిరిగుట్ట: జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య, కౌన్సిలర్ ఆవుల మమతా సాయి, నాయకులు ఆరె శ్రీధర్, ముఖ్యర్ల సతీష్, పేరబోయిన సత్యనారాయణ, గడ్డం చంద్రం, బాలరాజ్ గౌడ్, అంకం నరసింహ, దండబోయిన వీరేశం, బండి వాసు, యాకూబ్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

రామన్నపేట : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని న్యాయవాది, ఐలూ జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మునిపంపుల భగత్‌సింగ్ విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన చిల్డ్రన్ ఫెస్టివల్ ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎలిమినేటి మల్లేశం, గంటిపాక ముత్యాలు, తొల్పునూరి చంద్రశేఖర్, బొడ్డుపల్లి వెంకటేశం, గంటిపాక శివకుమార్, నోముల రమేష్, జంపాల అండాలు, తాళ్లపల్లి జితేందర్, స్వామి, నాగార్జున, ఉపేందర్, నరేష్, ధనమ్మ, ధనలక్ష్మీ, సంధ్య, రిజ్వాన పాల్గొన్నారు.


బ్రహ్మోత్సవాలు ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు

వలిగొండ : మండలంలోని సుంకిశాల గ్రామంలోని శ్రీ పద్మావతి అలివేలు మంగసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిత్యార్చన, ప్రాబోధిక, ప్రబంధ పారాయణం , పరమ పదోత్సవం, నివేదన పూజా కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అండెం కొండల్‌రెడ్డికి నివాళి



కొండల్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, వేముల వీరేశం

గుండాల: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి తండ్రి అండెం కొండల్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ఎల్లంల సంజీవరెడ్డి, ద్యాప కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, నరేందర్ గుప్తా, మదార్, చిర్ర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఎం

ఆత్మకూరు(ఎం): ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. సోమవారం మండలంలోని తుక్కాపురంలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మల్లెల శ్రీశైలం, నాయకులు పొనగాని స్వామి, హరీష్, వనం రాములు, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరికోత కష్టాలు

- గ్రామాల్లో వేధిస్తున్న కూలీల కొరత
- వరికోతలకు హార్వెస్టర్లపైనే ఆధారపడుతున్న రైతులు
- యంత్రాలకు గిరాకీ ఉండడంతో తప్పని ఎదురుచూపులు



రాజాపేటలో వరికోత కోస్తున్న హార్వెస్టర్



ఎండిపోయి నేలవాలిన వరిచేను

రాజాపేట : ఆరుగాలం శ్రమించి పండించిన వరిపంటను కోయించేందుకు రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలవ్యాప్తంగా కూలీలు, యంత్రాల కొరత ఉండడంతో కోతల కోసం రైతులు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో చేతికొచ్చిన పంట ఎండిపోయి నేలవాలుతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. గత సీజన్‌లో మండల పరిధిలో సుమారుగా 20వరకు వరికోత యత్రాలు అందుబాటులో ఉండేవి. కాగా ఈ సీజన్‌లో ఆరు వరికోత యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండడంతో యంత్రాలకు డిమాండ్ ఏర్పడింది. దీంతో ఇదే అదునుగా భావించిన యంత్రాల నిర్వాహకులు గంటకు 2వేల రూపాయల పైనే డిమాండ్ చేస్తుండడంతో అన్నదాతలు చేసేదిలేక అడిగినంతా ఇస్తూ మిన్నకుండిపోతున్నారు. యంత్రాల కొరత కారణంగా ఎకరాకు రూ.2వేలు ఇచ్చినా యంత్రాలు దొరకడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. హార్వెస్టర్ల యజమానులు చెప్పిన సమయం వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

40శాతమే పూర్తి..

మండల వ్యాప్తంగా గత వానాకాలం సీజన్‌లో 18500 ఎకరాల్లో వరిని సాగు చేశారు. కాగా ఈ వానాకాలం సీజన్‌లో సరైన వర్షాలు లేకపోవడంతో మండలంలో 16600 ఎకరాల మాత్రమే వరి సాగు చేశారు. అయితే మండలంలో వరికోతలను నెల క్రితమే ప్రారంభించారు. మండలంలో కూలీల కొరత ఉండడం, యంత్రాలతో గంటల వ్యవధిలోనే పంట చేతికి వస్తుండడంతో రైతులు వరికోతలకు రైతులు యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే మండలంలో అవసరానికి తగ్గట్టు యంత్రాలు అందుబాటులో లేకపోవడంతో వరికోతలు నెమ్మదిగా జరుగుతున్నాయి. ఇప్పటివరకు 40 శాతం మాత్రమే వరికోతలు పూర్తియినట్లు సమాచారం. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు కష్టాన్ని గుర్తించి పంటకోతకు రైతులకు యంత్రాలను అందించడంతో పాటు వ్యవసాయ పనులకు ఉపాధిహామీ పథకాన్ని అనుసంధానం చేయాలని రైతులు వేడుకుంటు న్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



“మండలంలో వరికోతల కోసేందుకు కూలీల కొరత తీవ్రంగా ఉంది. వరికోత యంత్రాలు దొరకడం లేదు. దీంతో వరికోతలకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పంట చేతికొచ్చి నెల రోజులైనా మండలంలో వరికోత యంత్రం దొరక లేదు. ఇతర మండలానికి వెళ్లి వరికోత యంత్రాన్ని తీసుకొచ్చాను. ప్రభుత్వం వ్యవసాయ పనులకు ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తే బాగుంటుంది.

– శావులం సాయిలు, రైతు, రాజాపేట

పంట ఎండిపోతోంది



“సమయం ఆదాతోపాటు సులువుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేర్చే వెసులుబాటు ఉండడంతో వరికోతలకు పూర్తిగా హార్వెస్టర్లపైనే ఆధారపడుతున్నాం. మండలంలో ప్రస్తుతం వరికోత యంత్రాలు కూడా అందుబాటులో లేవు. వరికోసేందుకు గత కొద్ది రోజులుగా హార్వేస్టర్ కోసం ఎదురు చూస్తున్నాం. యంత్రాలు దొరకకపోవడంతో చేతికొచ్చి పంట ఎండిపోయి నేలవాలుతుంది.

–పిండికూర శ్రీనివాస్, రైతు

శివాలయాల్లో ప్రత్యేక పూజలు



భువనగిరి : పచ్చల కట్టసోమేశ్వరాలయంలో దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

భువనగిరి : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా పట్టణంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని శ్రీ పచ్చకట్ట సోమేశ్వరాలయం, శ్రీ దక్షిణేశ్వర స్వామి దేవాలయం, శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, ఆజాద్ రోడ్డు, ఖిలానగర్‌లోని శివాలయాలు ఉదయం నుంచే భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేక పూజలు,గణపతి హోమం, కుంకుమార్చన, అభిషేకాలు నిర్వహించి కార్తీక దీపాలను వెలిగించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయాల నిర్వాహకులు కందుల సహదేవ్, కోల్లూరి రాజు, రత్నపురం శ్రీశైలం, పూజారులు నాగరాజు శర్మ, నవీన్, బాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు దేవాలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. వెల్లంకి శ్రీ శంభు లింగేశ్వరస్వామి దేవాలయంలో ఆకాశదీపాన్ని వెలిగించారు.

కృత్రిమ గర్భధారణతో మేలైన పశుసంపద



మందులు పంపిణీ చేస్తున్న పశు వైద్య సిబ్బంది

రామన్నపేట : మేలైన పశుసంపదకు కృత్రిమ గర్భధారణ ప్రక్రియ దోహద పడుతుందని రామన్నపేట పశు వైద్యశాల ప్రాంతీయ సహాయ సంచాలకురాలు ఇందిర అన్నారు. సోమవారం మండలంలోని నీర్నెముల గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక పశువైద్య కేంద్రం వైద్యు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ వెంకటేష్, పర్యవేక్షకులు మహేష్, భానుచందర్, మౌనిక, సురేష్, మల్లేష్, నరసింహ, ముత్తయ్య పాల్గొన్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరిలో ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గొర్రెల మేకల పెంపకదారులు అనేక సంవత్సరాలు ప్రభుత్వాలపై పోరాడి సాధించుకున్న జీఓ 1016, జీఓ 559లను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ జీఓల ప్రకారం ప్రభుత్వ భూముల్లో గొర్రెలు, మేకలు మేపుకోవడానికి, చెరువులు, కుంటలో తుమ్మ కొమ్మలను కొట్టుకోవడానికి అవకాశ ఉంటుందన్నారు. అనుమతులు ఉంటాయన్నారు. జిల్లాలోని గుట్టలను ప్రైవేటు సంస్థలకు లీజుకు ఇస్తుండడంతో గొల్లకురుమలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



అడ్డగూడూరు : మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారి పెసరు లింగారెడ్డి



మోత్కూరు : కిచెన్ స్టోర్ రూమ్‌ను పరిశీలిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య

అడ్డగూడూరు : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని డీ రేపాక, చౌల్లరా మారం పాఠశాలలను ఎంఈఓ సబితతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మ, యాదగిరి, ఉపాధ్యాయులు స్వప్న, నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జెడ్పీ ఉన్నత పాఠశాల తనిఖీ..

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం మండల ప్రత్యేక అధికారి, వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ అధికారి పి.యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కిచెన్ స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి వినియోగించే బియ్యం, కూరగాయలను పరిశుభ్రమైన ప్రాంతంలో నిల్వ చేయాలని సూచించారు. ఆయన వెంట స్థానిక ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: పట్టణంలోని బీసీ పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్‌ను ఎంపీడీఓ నవీన్ కుమార్ సోమవారం రాత్రి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని, కిచెన్, విద్యార్థుల రూమ్‌లు, మంచి నీరు, వాటర్ ట్యాంక్, వాష్ రూమ్‌లను పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని మాసాయిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

డేటా ఎంట్రీలో తప్పులు లేకుండా చూడాలి



చౌటుప్పల్ రూరల్: డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుప్రాన్‌పేట గ్రామంలోని ఆశోక ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన సర్వే డేటా ఎంట్రీ కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఎన్యూమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు చేస్తున్న డేటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ పరిధిలో కుటుంబ సర్వే దాదాపు పూర్తి దశకు వచ్చిందన్నారు. సర్వే సమయంలో ఇంటి దగ్గర లేనివారు గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులకు లేదా మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి సర్వే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎంపీడీఓ సందీప్,ఎంపీఓ ఉట్కూరి అంజిరెడ్డి, ఏఎస్ఓ పవన్ పాల్గొన్నారు.

98శాతం సర్వే పూర్తి

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 98శాతం పూర్తయిందని మున్సిపల్ కమిషనర్ పి. రామాంజులరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వేలో నమోదు వివరాలు నమోదు చేయించుకోని వారు మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9000617727 నంబర్‌ను సంప్రదించి సర్వేలో వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే 98శాతం పూర్తయ్యిందని ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ సోమవారం తెలిపారు. మండలంలో 10,800 ఇళ్లకు గుర్తించి 75 మంది ఎన్యుమరేటర్లతో ఇంటింటా సర్వే చేపట్టామన్నారు. వలస వెళ్లిన వారు, లేదా ఇంటికి తాళం వేసి ఉండి సమగ్ర సర్వేలో నమోదు చేసుకోని కుటుంబాల వారుంటే వెంటనే ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీ లేదా నోడల్ అధికారి ఫోన్ నంబర్‌ను 9505406757 సంప్రదించాలన్నారు. వంతశాతం సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

గుండాల : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వందశాతం పూర్తిచేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకరయ్య అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మండలంలో చేపట్టిన కుటుంబ సర్వే 98శాతం పూర్తయిందన్నారు. సర్వేకు వచ్చిన సమయంలో అందుబాటులో లేని కుటుంబాలు గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా మోడల్ అధికారి, ఎంపీడీఓ కార్యాలయంలో గాని 9398990013 నంబర్‌ను సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు.

మోటకొండూర్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 98శాతం పూర్తయిందని మండల ప్రత్యేక అధికారి, డీసీఓ శ్రీధర్, ఎంపీడీఓ ఇందిర అన్నారు. సోమవారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రా మంలో జరుగుతున్న సర్వేను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్ర శేఖర్, ఎన్యూమరేటర్‌లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేసుకోవాలి

వలిగొండ : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో తప్పని సరిగా కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో జితేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారు ఆయా పంచాయతీ కార్యదర్శులను, సమగ్ర కుటుంబ సర్వే నోడల్ అధికారిని సంప్రదించి తమ కుటుంబ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించేకోవాల్నారు.

వినతులు స్వీకరించి.. హామీలు ఇచ్చి



చౌటుప్పల్ : కేటీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులు



రామన్నపేట: కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

- మహబూబాబాద్‌కు వెళ్తున్న కేటీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు
- పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేత

చౌటుప్పల్ రూరల్: మహబూబాబాద్ జిల్లాలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సోమవారం చౌటుప్పల్ బస్టాండ్ వద్ద మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రీజనల్ రింగ్‌రోడ్డు భూ నిర్వాసితులు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ బాధలను వివరించారు. రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని నిర్వాసితులకు హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసినవారిలో భూ నిర్వాసితులు మల్లేష్, బోరెం ప్రకాష్‌రెడ్డి, వెంకటేష్, ప్రభాకర్‌రెడ్డి, చింతల సురేందర్ రెడ్డి, జాల జంగయ్య పాల్గొన్నారు.

అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుంటానని హామీ

రామన్నపేట : త్వరలో రామన్నపేటకు వస్తానని, అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్థానిక బీఆర్ఎస్ నాయకులకు హామీ ఇచ్చారు. సోమవారం మహబూబాబాద్‌లో చేపట్టిన ధర్నాలో పా ల్గొనేందుకు వెళ్తున్న కేటీఆర్‌కు చిట్యాలలో బీఆర్ఎస్ నాయకులు మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భగా అంబుజా సిమెంట్ ఏర్పాటు ప్రతిపాదన విషయాన్ని ఆయనకు వివరించారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకొని తీరుతానని.. త్వరలో రామన్నపేటకు వచ్చి స్థానిక ప్రజలను కలుస్తానని హామీ ఇచ్చినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి

భూదాన్‌పోచంపల్లి : గౌరెల్లి, భద్రాచలం జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి ఇవ్వాలని లేదా మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 10 గ్రామాల్లో సుమారు 229 ఎకరాల సాగుభూమిని రైతులు కోల్పోతున్నారన్నారు. బహిరంగ మార్కెట్‌లో ఎకరం భూమి కోటి రూపాయలకు పైగా ధర పలుకుతుందన్నారు. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం రూ.7.50 లక్షలు చెల్లిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మధు, జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, పుష్పలత, మల్లారెడ్డి, వీరారెడ్డి, హరీష్, కిష్టయ్య, నరేందర్‌రెడ్డి, యాదయ్య, ప్రసన్న, నర్సింహ, పర్వతాలు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలి



ధర్నాలో పాల్గొన్న ధర్మ సమాజ్ పార్టీ ప్రతినిధులు

భువనగిరిటౌన్ : అందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నరేందర్ మహారాజ్ అన్నారు. సోమవారం ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పించడంతో పాటు నిరుపేదలకు భూమి, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్, సామాజికవేత్త బట్టు రాం చంద్రయ్య, జిల్లా నాయకులు శ్రీను, లింగస్వామి , నర్సింగ్, శ్రీకాంత్ , మహేష్, స్వామి, రవి, అశోక్, నరేందర్, శాంతి కుమార్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం



భువనగిరిటౌన్ : విద్యార్థులతో మాట్లాడుతున్న ఉప్పల శాంతికుమార్

భువనగిరిటౌన్ : విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్సీ కళాశాల, పాఠశాల బాలుర వసతి గృహాన్ని సందర్శించి మాట్లాడారు. అరకొర సౌకర్యాలతో వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులకు దుప్పట్లు, దోమతెరలు స్వెటర్స్ అందజేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మారుపాక లోకేష్, జిల్లా సమితి సభ్యులు రాంపాక చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

హాస్టల్ వార్డెన్ పోస్టు భర్తీ చేయాలి

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టు భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. సోమవారం పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి హాస్టల్‌ను సందర్శించారు. మధ్యాహ్న భోజనాలను తనిఖీ చేసి మాట్లాడారు. హాస్టల్‌లో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ ఉదయ్ కుమార్, మైసోల్ల నరేందర్, సాయి, వినయ్, వరుణ్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై చర్య తీసుకోవాలి

యాదగిరిగుట్ట : ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఆధ్వర్యంలో సోమవారం ఎస్సైకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో పలువురు బీఆర్ఎస్ నాయరకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సాదువెల్లిలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం , మాజీ ఎంపీటీసీ సుగుణ రాంరెడ్డి పాల్గొన్నారు.

డీలక్స్ బస్సులు ఏర్పాటు చేయాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రం నుంచి ఉప్పల్ వరకు డీలక్స్ బస్సులు ఏర్పాటు చేయాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొడారి వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

మృతుడి కుటుబానికి పరామర్శ

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నెర్లకంటి మచ్చగిరి తండ్రి నెర్లకంటి సత్తయ్య ఇటీవల మృతి చెందాడు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేవూరి ధర్మేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పొన్న బోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బుషిపాక లక్ష్మీనారయ్య, కొండా సోంమల్లు, గజ్జి మల్లేష్, దాసరి తిరుమలేష్, స్వామి, చంద్రయ్య, మచ్చగిరి, కొంపెల్లి అంజయ్య, బద్దం సంజీవరెడ్డి, మెరుగు యాదగిరి, గణేష్, నరసింహ, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని బంగారుగడ్డ ప్రాంతానికి చెందిన మహమ్మద్ హాజీ, మహమ్మద్ యూసుఫ్‌ల కూతురు పెళ్లి కోసం అల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ నుంచి రూ.11వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు సయ్యద్ వహీద్, హఫీజ్, ఖమ్రుద్దీన్, ఎండీ జాఫర్, యూసఫ్, మీర్ షాహద్ అలీ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల గ్రామ పంచాయతీ వర్కర్ పల్లె భిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ కొండూరు విశాలాక్ష్మి, ఆకుల ఉదయ్, కుమార్, మహేందర్, బాలమల్లు, ఎర్ర ముత్తయ్య, లింగమల్లు, శ్రీను, భిక్షం, ఎర్ర ఎల్లేష్, గణేష్, శ్రీను పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు దక్కడం హర్షణీయం

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ బీసీలకు దక్కడం హర్షణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన స్థానికి విలేకరులతో మాట్లాడారు. మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బలహీన వర్గాలకు చెందిన నూనెముంతల విమలవెంకటేశ్వర్లు గౌడ్‌ను నియమించడంపై సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు కలిమెల నర్సయ్య, నోముల రమేష్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి ఉన్నారు.

మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కుసంగుల రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సింహగర్జనకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దొంతసత్యం, పెరమండ్ల యాదగిరి,రాపోలు పవన్ కుమార్, బుంగ శేఖర్, మొగిలి పాక కృష్ణ, రాపోలు రఘుపతి, కంచి రామలింగం,గోపి, రమేష్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకరించాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య కోరారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 15 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ప్రభుత్వం మారడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న గత ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులకు అనుమతులు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులకు అనుమతులు ఇప్పించాలని కోరారు. సమావేశంలో పుట్ట మల్లేషం, పత్తి వెంకటేష్, బాలస్వామి, పూల శ్రవణ్, పంతం కృష్ణ, అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మజ్దూర్ యూనియన్‌ను గెలిపించాలని ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న యూనియన్ నాయకులు

రామన్నపేట : వచ్చే నెలలో జరగనున్న రైల్వే యూనియన్ ఎన్నికల్లో సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్‌ను గెలిపించాలని కోరుతూ ఆ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో సోమవారం రామన్నపేట రైల్వేస్టేషన్‌లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాణి, మంగమ్మ సంధ్యారాణి, నాగలక్ష్మి, స్వప్న, జ్యోతీ, అరుణ, భిక్షపతి పాల్గొన్నారు.